# నంబర్ టెస్ట్

1. కింది సంఖ్యా శ్రేణిలో ముందు 3 ఉండి, తరువాత 6 వచ్చే 9లు ఎన్ని ఉన్నాయి?

396939393963639569569396 39

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

**సాధన:**

ఇచ్చిన సంఖ్యా శ్రేణిలో ప్రశ్న ప్రకారం కావలసిన సంఖ్య **396**

39693939396363956956939639

సమాధానం (సి)

2. కింది సంఖ్యా శ్రేణిలో ముందు 5 ఉండి, తరువాత 3 లేని 8లు ఎన్ని ఉన్నాయి?

58338558545838583853858853858 3

ఎ) 4 బి) 2 సి) 3 డి) 1

**సాధన:**

ఇచ్చిన సంఖ్యా శ్రేణిలో ప్రశ్న ప్రకారం కావలసిన సంఖ్య **583** కాకూడదు.

583385585458385838538588538583

సమాధానం (బి)

3. కింది సంఖ్యా శ్రేణిలో ముందు సరి సంఖ్య, తరవాత బేసి సంఖ్య కలిగిన 9లు ఎన్ని ఉన్నాయి?

2942953926547189914 98

ఎ) 3 బి) 2 సి) 4 డి) 1

**సాధన:**

ఇచ్చిన సంఖ్యా శ్రేణిలో ముందు సరిసంఖ్య, తరువాత బేసి సంఖ్య కలిగిన 9లు

294295392654718991498

సమాధానం (బి)

## అభ్యాసం

1. కింది సంఖ్యా శ్రేణిలో ముందు 6 ఉండి, తరువాత 7 లేని 3లు ఎన్ని ఉన్నాయి?

237435637463896351837242863 9

ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

2. కింది సంఖ్యా శ్రేణిలో ముందు ప్రధాన సంఖ్య, తరవాత బేసి సంఖ్య కలిగిన 6లు ఎన్ని ఉన్నాయి?

3645763543645641639634 56

www.sakshieducation.com

ఎ) 3　　బి) 2　　సి) 4　　డి) 1

## జవాబులు

1) సి　　2) బి

# ర్యాంకింగ్ టెస్ట్

**1. 46 మంది విద్యార్థులు గల ఒక తరగతిలో కవిత ర్యాంకు 12 అయిన ర్యాంకు చివరి నుంచి ఆమె ఎన్నవది?**

ఎ) 33　　బి) 34　　సి) 35　　డి) 36

**సాధన:**

కవిత కంటే ఎక్కువ ర్యాంకు గల విద్యార్థులు 46–12 = 34.

అందువల్ల కవిత ర్యాంకు చివరి నుంచి 35 అవుతుంది.

సమాధానం (సి)

**2. 42 మంది విద్యార్థులు గల ఒక తరగతిలో మహేష్ కింది నుంచి 16వ ర్యాంకును కలిగి ఉన్నాడు. అయిన పై నుంచి మహేష్ ర్యాంకు ఎంత?**

ఎ) 24　　బి) 25　　సి) 26　　డి) 27

**సాధన:**

తరగతిలో పై నుంచి మహేష్ ర్యాంకు = 42–16+1 = 27

సమాధానం (డి)

**3. ఒక వరుసలో కొన్ని చెట్లు ఉన్నాయి. వాటిలో ఒక చెట్టు రెండు వైపుల నుంచి 7వ స్థానంలో ఉంది. అయిన ఆ వరుసలో చెట్లెన్ని?**

ఎ) 14　　బి) 12　　సి) 13　　డి) 11

**సాధన:**




మొత్తం చెట్ల సంఖ్య = 6+1+6 = 13

సమాధానం (సి)

www.sakshieducation.com

## అభ్యాసం

1. ఒక వరుసలో గల కొద్ది మంది బాలురులో నరేష్ ఎడమ నుంచి 7వ వాడు, శ్రీను కుడివైపు నుంచి 12వ వాడు. వారిద్దరు పరస్పరం తమ స్థానాలను మార్చుకుంటే నరేష్ ఎడమ వైపు నుంచి 22వ వ్యక్తి అయిన ఆ వరుసలోని బాలుర సంఖ్య ఎంత?

ఎ) 19 బి) 31 సి) 33 డి) 30

2. 40 మంది విద్యార్థులు గల ఒక వరుసలో విజయ్ కుడివైపు నుంచి 14వ స్థానంలో ఉన్నాడు. అయితే ఎడమ వైపు నుంచి విజయ్ స్థానం ఎంత?

ఎ) 24 బి) 25 సి) 26 డి) 27

## జవాబులు

1) సి 2) డి

# టైమ్ సీక్వెన్స్ టెస్ట్

1. మదన్‌కు తన చెల్లెలు పూజ పుట్టిన రోజు 18 అక్టోబర్ తరవాత 21 అక్టోబర్‌కు ముందు అని జ్ఞాపకం ఉంది. కాని వాళ్ళ నాన్నకి అక్టోబర్ 19 తరవాత అక్టోబర్ 22కు ముందు అని జ్ఞాపకం. అయిన పూజ అసలు పుట్టిన తేదీ ఏది?

ఎ) 19 అక్టోబర్ బి) 20 అక్టోబర్ సి) 21 అక్టోబర్ డి) 22 అక్టోబర్

సాధన:

18 అక్టోబర్ తరువాత 21 అక్టోబర్‌కు ముందు గల రోజులు = 19 అక్టోబర్, 20 అక్టోబర్

19 అక్టోబర్ తరువాత 22 అక్టోబర్‌కు ముందు గల రోజులు = 20 అక్టోబర్, 21 అక్టోబర్

పూజ పుట్టిన తేదీ 20 అక్టోబర్

సమాధానం (బి)

2. సునీత ఇంటి నుంచి తన కార్యాలయానికి ఉదయం 20 నిమిషాల తక్కువ 7 గంటలకు బయలుదేరి తన స్నేహితురాలు కల్పన ఇంటికి 25 నిమిషాల్లో చేరుకుంది. తరువాత వాళ్లిద్దరూ 15 నిమిషాల్లో అల్పాహారం ముగించుకుని, అనంతరం 35 నిమిషాల్లో కార్యాలయానికి చేరుకున్నారు. అయిన కల్పన ఇంటి నుంచి వారు కార్యాలయానికి బయలుదేరిన సమయం?

ఎ) 7:40 am బి) 7:20 am సి) 7:45 am డి) 8:15 am

సాధన:

సునీత ఇంటి నుంచి బయలుదేరిన సమయం = 6:40 am

కల్పన ఇంటి నుంచి బయలుదేరిన సమయం = 6:40+25 ని.+15 ని. = 7:40 am

సమాధానం (బి)

# అరేంజ్‌మెంట్ టెస్ట్

1. రాము సీత కన్నా పొడుగైనవాడు. అమర్ కృష్ణ కన్నా పొడుగు, కానీ సీత అంత పొడుగు కాదు. రాకేష్ రాము కన్నా పొడుగు. వారందరిలో పొట్టి ఎవరు?

ఎ) అమర్ బి) సీత సి) కృష్ణ డి) రాము

సమాధానం: సి

2. సుమతి కన్నా లత ఒక సంవత్సరం వయసులో చిన్నది. సుమతి రజని కన్నా రెండు సంవత్సరాలు వయసులో పెద్దది. రాజు రజని కన్నా ఒక సంవత్సరం పెద్దవాడు. ఇపుడు వారిలో అందరికంటే తక్కువ వయసు కలిగిన వారు?

ఎ) సుమతి బి) లత సి) రజని డి) రాజు

సమాధానం: సి

3. ఒక ఆఫీసులో జేమ్స్, సోహన్ కన్నా పెద్ద హోదా కలవాడు. రాహుల్ , సోహన్ కన్నా చిన్న హోదా కలవాడు. అందరి కన్నా చిన్న హోదా కలిగిన వారెవరు?

ఎ) సోహన్ బి) రాహుల్ సి) జేమ్స్ డి) సోహన్, రాహుల్

సమాధానం: బి

# సీటింగ్ అరేంజ్‌మెంట్

A, B, C, D, E, F అనే ఆరుగురు మిత్రులు ఒక రౌండ్ టేబుల్ చుట్టూ కింద చెప్పిన విధంగా కూర్చున్నారు. F, Bల మధ్యలో ఈ కూర్చున్నాడు. Dకి ఎడమవైపు రెండో స్థానంలో A, Eకి కుడి స్థానంలో A ఉన్నారు. అయితే

1. Aకి ఎదురుగా ఉన్నది ఎవరు?

ఎ) B బి) C సి) E డి) D

2. Dకి ఎదురుగా ఉన్నది ఎవరు?

ఎ) A బి) C సి) B డి) E

## జవాబులు

1) ఎ 2) బి